# దేవుని ప్రజలు ఆరిన నేలపై నడుస్తూ ఎర్రసముద్రం దాటారు

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా నీ వాక్యం కేవలం మనుష్యుల ఆలోచన కాదనీ, మేము నమ్మే ప్రతి విషయం గొప్ప చారిత్రాత్మక ఘటన నుండి ఉద్భవించిందని నమ్మడానికి సహాయం చేయి."

క్రింది వానిలో నుండి పిల్లలకు తగిన ఏదైనా అభ్యాస క్రియను ఎన్నుకొండి.

ఒక పెద్దబ్బాయి / అమ్మాయి లేదా టీచర్ మోషే ఎర్రసముద్రాన్ని దాటిన కథను చెప్పాలి. లేదా చదివి వినిపించాలి. దేవుడు గొప్ప ఆశ్చర్యకార్యాలు చేయడం ద్వారా తన ప్రజలను దాస్యం నుండి ఎలా విడుదల చేశాడో **నిర్గమకాండం 14వ అధ్యాయం** వివరిస్తుంది.

కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి. *(ప్రతి ప్రశ్నకు ఎదురుగా జవాబు సూచించబడింది.)*

- ఇశ్రాయేలీయులు ఐగుప్తును వదలి వెళ్ళిన తర్వాత ఐగుప్తీయులు వారిని ఎక్కడ పట్టుకున్నారు? *(నిర్గమ 14:9వ వచనం చూడండి.)*
- ఇశ్రాయేలీయుల పక్షాన యుద్ధం చేస్తానని ఎవరు వాగ్దానం చేశారు? *(14వ వచనం చూడండి.)*
- దేవుడు ఆ రోజు రాత్రి ఇశ్రాయేలీయులను ఐగుప్తీయులనుండి ఏ విధంగా వేరు చేశాడు? *(19–20 వచనాలు చూడండి.)*
- మోషే సముద్రము వైపు తన చెయ్యి చాపగా ఏమి సంభవించెను? *(21 వచనం చూడండి.)*
- ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రాన్ని ఏ విధంగా దాటారు? *(22వ వచనం చూడండి.)*
- ఇశ్రాయేలీయులను తరిమిన ఐగుప్తు సైనికులకు ఏం జరిగింది? *(28వ వచనం చూడండి.)*



**నిర్గమకాండం 14వ అధ్యాయం నుండి ఎర్రసముద్రందాటే కథను నాటికగా ప్రదర్శించండి.**

- ఆరాధన సమయంలో సంఘ నాయకులతో కలిసి పిల్లల ప్రదర్శనకు ఏర్పాట్లు చేయండి.
- నాటికను సిద్ధంచేయడానికి పిల్లలతో కలిసి కొంత సమయం గడపండి.
- కథలోని అన్ని సంఘటనలు ప్రదర్శించనవసరంలేదు.

- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

  **పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు ఈ క్రింది పాత్రలను ధరించాలి.

  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏంచేయాలో ఏంచెప్పాడో సూచించాలి.

  **మోషే :** చేతిలో ఒక పెద్దకర్రను పట్టుకోవాలి.

  **ఫరో :** ఒక ప్లాస్టిక్ సంచీని తలపై బోర్లించినట్టుగా పెట్టి కిరీటంలాగా ఉపయోగించాలి. లేదా కిరీటం లాగా ఏదైనా ధరించాలి.

  **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి

  **ఐగుప్తు సైనికులు :** రథాలపై ఉన్నట్టుగా కుర్చీలపై నిలబడాలి.

  **గుర్రాలు :** కుర్చీల (రథాల) ముందు మోకాళ్ళపై వంగి గుర్రాలవలె సకిలించాలి.

  **ఇశ్రాయేలీయులు :** ఆందోళనగా నిస్సహాయంగా చూడాలి.

  **గొర్రెలు :** మోకాళ్ళ మీద చేతుల మీద వంగి ముందుకు వెళ్తూ గొర్రెలవలె అరవాలి.

  **ఎర్ర సముద్రం :** పిల్లలు వరుసగా నిలబడి చేతులు పైకెత్తి గోడలా నిలిచిన నీళ్ళవలె ఉండాలి.

**కథకుడు :** నిర్గమకాండం 14:1–20 నుండి కథలోని మొదటి భాగం చెప్పి "ఫరో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**ఫరో :** సైనికులారా, మన ఇశ్రాయేలు బానిసలు పారిపోయారు. మీ రథాలు తీయండి. వెళ్ళి వారిని పట్టుకోండి.

**ఐగుప్తు సైనికులు :** (కుర్చీలపై నిలబడి) రథాలపై నిలబడి గుర్రాలను అదిలిస్తున్నట్టుగా నటించాలి. త్వరగా వెళ్ళి ఇశ్రాయేలీయులను పట్టు కొందాం. వారు సముద్ర తీరంలో చిక్కుకొన్నారు. మన నుండి తప్పించుకోలేరు.

**ఇశ్రాయేలీయులు :** ఆందోళనగా అరవాలి"మనం చిక్కుకున్నాం" మనమిక్కడే చనిపోతాం దేవా మాకు సహాయం చేయి అని కేకలు వేయాలి.

**గొర్రెలు :** గొర్రెల వలె శబ్దాలు చేయాలి.

**ఇశ్రాయేలీయులు :** చూడండి దేవుని అగ్నిస్థంభం మనకు మరియు ఐగుప్తు సైనికులకు మధ్యన నిలిచింది. ఈ చీకటి రాత్రిలో వారు మనలను చూడలేరు.

**కథకుడు :** నిర్గమకాండం 14:21–31 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి.

**ఎర్రసముద్రం :** సముద్రం చీలిపోయి దారి ఇస్తున్నట్లుగా పిల్లలు రెండు వరుసలలో నిలబడాలి.

**కథకుడు :** మోషే ఏమంటున్నాడో వినండి.

**మోషే :** చేతిలోని కర్రను ఎర్ర సముద్రం వైపుకు చాచి ఇలా అనాలి. "దేవుడే మన పక్షాన యుద్ధం చేస్తాడు. చూడండి. గాలి, నీటిని పాయలుగా ఎలా విడగొడుతుందో! మీరు ఆరిన నేల మీదనడుస్తూ సముద్రాన్ని దాటుతారు.

**ఎర్రసముద్రం :** చేతులుపైకెత్తి నిలబడి దారి ఇస్తున్నట్టు రెండు వరుసలలోని పిల్లలు దూరంగా జరగాలి.

**ఇశ్రాయేలీయులు మరియు గొర్రెలు :** సముద్రం మధ్యలో ఏర్పడిన దారి మీద నడుస్తూ రెండు వైపుల చూచి "మనకు ఇరువైపుల గోడలా నిలిచిన నీటిని చూడండి" అని అరవాలి.

**ఫరో :** చూడండి. గాలి సముద్రం మధ్యలో దారి నేర్పర్చింది. వారి వెనక వెళ్ళండి.

**ఐగుప్తు సైనికులు మరియు గుర్రాలు :** ఇశ్రాయేలీయుల వెనకే వెళ్తారు. సైనికులు రథాలపై నుండి దూకి గుర్రాల వెంట వెళ్తారు. మధ్యలోకి వెళ్ళిన తర్వాత, ఏం జరుగుతుంది! నారథ చక్రాలు ఊడిపోయాయి. "నా రథ చక్రాలు మట్టిలో కూరుకుపోయాయి. నారథం ఆగిపోయింది. నీళ్ళు వెనక్కి వస్తున్నాయి అని ఒక్కొక్కరు ఒక్కొక్క మాటగట్టిగా అరిచినట్టు చెప్పాలి. కేకలు వేయాలి. గుర్రాలు సకిలిస్తూ పడిపోవాలి. సైనికులు కూడా పడిపోయి చచ్చిపోయినట్టుగా కదలకుండా ఉండాలి.


**ఎర్రసముద్రం :** ఐగుప్తు సైనికుల మీద, గుర్రాల మీద పడిపోవాలి.

**ఇశ్రాయేలీయులు :** మన దేవుడు తన గొప్ప శక్తి ద్వారా మనలను రక్షించాడు.

**కథకుడు** లేదా ఒకపెద్ద అబ్బాయి / అమ్మాయి సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్లయితే పైన పేర్కొన్న ప్రశ్నలను వారు పెద్దవారిని అడగవచ్చు.

**చర్చ :** దేవుడు తన ప్రజలను దుష్టశక్తుల నుండి ఎలా విడిపిస్తాడో వివరించే ఉదాహరణ చెప్పమని పిల్లలను అడగాలి.



ఒక రథం యొక్క పటాన్ని గీయండి. దానిని చూస్తూ గీయమని పిల్లలకు చెప్పండి. వారు తమ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, ఈ లోకంలో ఉన్న ఏశక్తిని అయినా దేవునిశక్తి ఎలా ఓడిస్తుందో ఇది తెలియజేస్తుందని వివరించండి.

**ఫిలిప్పి :** 4:13– కంఠస్థం చేయండి.

**కవిత :** కీర్తన 15:1, 2 మరియు 11 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక్కో వచనం చెప్పాలి.

పెద్ద పిల్లలు తన ప్రజలను ఐగుప్తు దాస్యం నుండి దేవుడెలా విడిపంచాడో వివరించే కవితలను, పాటలను రాయాలి. లేదా దేవుడు మనలను పాపపు బానిసత్వం నుండి ఈనాడు కూడా ఎలా విడిపించగలడో వర్ణించాలి.

**ప్రార్థన :** ప్రియప్రభువా నీవు గొప్ప శక్తిమంతుడవు నీవు ఐగుప్తు సైన్యాన్ని, గుర్రాలను సముద్రంలో ముంచేశావు. బానిసత్వంలో మగ్గిపోతూ నీకు మొరపెట్టిన నీ ప్రజల ప్రార్థన నీవు విన్నావు. మరియు వారిని రక్షించావు. మేము ఎప్పుడు ప్రార్థించినా నీవు వింటావు గనుక నీకు వందనాలు.

Copyright © 2003 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net